క్లుప్తంగా

రేపు పెద్దారవీడులో స్పందన

పెద్దారవీడు: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో కలెక్టర్ దినేష్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు స్పందన కార్యక్రమానికి హాజరవుతారని, మండలంలోని ప్రజలు అర్జీల రూపంలో తమ సమస్యలు విన్నవించుకోవాలని ఆయన కోరారు.

పేదలకు దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు

బేస్తవారిపేట: నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక క్రీస్తు సంఘం చర్చిలో పేదలకు బుధవారం బుధవారం పంపిణీ చేశారు. వృద్ధులు, వితంతువులకు చీరలు, సువార్తీకులకు దుస్తులు అందజేశారు. వేశపోగు భరణి, కవలకుంట్ల ఇస్సాక్ పాల్గొన్నారు.

కురిచేడు వైద్యాధికారిగా రవితేజ


వైద్యాధికారి రవితేజ

కురిచేడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రెండో వైద్యాధికారిగా రవితేజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆళ్లగడ్డ మండలం దొర్నిపాడు ఆరోగ్య కేంద్రం పరిధిలోని 104 వాహనంలో వైద్యాధికారిగా పనిచేసిన అనంతరం నంద్యాలలో డీఏఐసీగా పనిచేస్తూ రెగ్యులర్ వైద్యాధికారిగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన్ను వైద్యాధికారి ప్రవీణ్, వైద్య సిబ్బంది పరిచయం చేసుకున్నారు.

పోటీల్లో మార్కాపురం విద్యార్థులకు బహుమతులు


బహుమతులు సాధించిన విద్యార్థులు

మార్కాపురం టౌన్: జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులో నిర్వహించిన పోటీల్లో మార్కాపురం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించినట్లు హెచ్ఎం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వ్యాస రచన పోటీల్లో ప్రథమ స్థానం జి.రంగ శివనాయుడు, క్విజ్ పోటీల్లో ద్వితీయ స్థానం ఎస్‌కేఅమర్, వక్తృత్వ పోటీల్లో తృతీయ స్థానాన్ని అజ్మీర్‌ఖాన్ పొందారని, వీరికి రూ.1500, రూ.1000, రూ.750 నగదు బహుమతి అందించారని వివరించారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి


మాట్లాడుతున్న ఎంఈవో ఆంజనేయులు

యర్రగొండపాలెం: విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, దీంతో జ్ఞానం పెరుగుతుందని ఎంఈవో పి.ఆంజనేయులు అన్నారు. బుధవారం ప్రకాశం గ్లోబల్ ఎన్నారై ఫోరం, ప్రవాస భారతీయ వాసవి సంఘం, సేవింగ్స్ స్మైయిల్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ.1.50 లక్షల విలువ చేసే పుస్తకాలను మండలంలోని కొలుకులకు చెందిన ఎన్నారై హరినాథ్ యర్రగొండపాలెం, కొలుకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయంలోని పుస్తకాలు చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కొలుకుల పాఠశాలకు రూ.లక్ష, యర్రగొండపాలెం పాఠశాలకు రూ.50 వేల విలువ చేసే పుస్తకాలు అందజేసిన హరినాథ్‌ను ఆయన అభినందించి సన్మానించారు. ఎంఈవో-2 మల్లునాయక్, కార్యక్రమ కో ఆర్డినేటర్ శాఖమూరి శ్రీనివాసరావు, రిటైర్డ్ హెచ్ఎంలు డి.బాదరయ్య, వై.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


తర్లుపాడు: క్రీడల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


పెద్దదోర్నాల: ఉత్సాహంగా కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు


కురిచేడు: క్రీడాకారులతో జెడ్పీటీసీ నాగిరెడ్డి, అధికారులు

ప్రతిభను గుర్తించేందుకే
ఆడుదాం ఆంధ్రా

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

తర్లుపాడు: ప్రతిభను గుర్తించి జాతీయ స్థాయిలో పోటీపడేలా క్రీడాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం తర్లుపాడు జెడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న ఆటల పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువ క్రీడాకారులు పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే వాలీబాల్, క్రికెట్ ఆడారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, ఎంపిడిఓ నరసింహులు, ఎస్సై వేముల సుధాకర్, సొసైటీ చైర్మన్ కుందురు సత్యనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పెద్ద మస్తాన్, సర్పంచ్ పి.వరాలు, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ అంకమ్మ, మండలంలోని ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, సర్పంచ్‌లు, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం సుధాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

■ పొదిలి రూరల్: పొదిలి మండలంలోని ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు బుధవారం ఉత్సాహంగా సాగాయి. ఏలూరు-టి.సల్లూరు గ్రామాల జట్లు క్రికెట్, వాలీబాల్ పోటీలు హోరాహోరీగా తలపడ్డారు. క్రీడా పోటీలను అధికారులు, నాయకులు పర్యవేక్షించారు.

■ కొనకనమిట్ల: ఆడుదాం ఆంధ్ర పోటీలు రెండో రోజు బుధవారం మండలంలోని 18 గ్రామ సచివాలయాల పరిధిలో ఉత్సాహంగా సాగాయి. కబడ్డీ, ఖోఖో పోటీలను ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, వైఎస్సార్‌సీపీ జిల్లా దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శి నుసుం బాలచంద్రుడు, చినారికట్ల సొసైటీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి, ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ షాజిదా, ఎంఈఓలు డాంగేష రీఫ్, బి.నరసింహరావు పర్యవేక్షించారు.

■ బేస్తవారిపేట: మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆటల పోటీలు ముమ్మరంగా నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. హెచ్ఎంలు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ కురిచేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. స్థానిక వైఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం కబడ్డీ పోటీలను జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి ప్రారంభించారు. యువకులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని వారి ప్రతిభను కనబరుస్తున్నారు.

■ పెద్దదోర్నాల: ఆడుదాం ఆంధ్రా పోటీలు రెండో రోజూ ఉత్సహంగా కొనసాగాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాలుగు సచివాలయాల పరిధిలోని క్రీడా కారులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి మోహనరావు, ఫిజికల్ డైరెక్టర్ పి.రామానాయక్ పాల్గొన్నారు.

■ కంభం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో రోజు ఆటల పోటీలు నిర్వహించారు. కబడ్డీ, షటిల్, క్రికెట్, ఇతర పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం జాయింట్ సెక్రటరీ వేశపోగు మధు, గురుమూర్తి, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శి బ్రహ్మయ్య, ఎంపీటీసీలు రఫి, ఆనంద్ పాల్గొన్నారు.

■ గిద్దలూరు రూరల్: క్రీడలు విద్యార్థులకు దోహదపడతాయని ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంబవరం, కె.ఎస్.పల్లె, సంజీవరాయుడుపేట, ఉయ్యాలవాడ గ్రామాల్లో నిర్వహించే ఆటల పోటీలను ఆయన బుధవారం పరిశీలించారు. నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని ఆదర్శ బీఈడీ కళాశాల ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈఓఆర్డీ చెన్నారావు పాల్గొన్నారు.

■ ముండ్లమూరు: మండలంలో ఆడుదాం..ఆంధ్రా ఆటల పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం సచివాలయాల స్థాయిలో క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మండలంలోని 17 సచివాలయాల పరిధిలో పేర్లు నమోదు చేసుకున్న క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముండ్లమూరు, ఈదర, మారెళ్ల సచివాలయాల పరిధిలో యువతీ,యువకులు ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్నారు.


పొదిలి: క్రికెట్ ఆడుతున్న యువకులు


గిద్దలూరు: ఖోఖో ఆడుతున్న బాలికలు


కొనకనమిట్లలో..


కంభంలో..


దొనకొండలో..

సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన


తర్లుపాడులో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

తర్లుపాడు: స్థానిక ఎస్సీ కాలనీలో 15 లక్షల ఎంపీ ల్యాడ్స్‌తో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ, మంచినీటి వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, సర్పంచ్ పి.వరాలు, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎబినేజర్, ప్రభాకర్, మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో డీఈ ఆదినారాయణ, ఎంపీడీఓ నరసింహులు, ఏఈ శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పెద్ద మస్తాన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు గంటా వెంకటరెడ్డి, తాడి రమణారెడ్డి, యక్కంటి రామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు అంకమ్మ, తిరుపతిరెడ్డి, దేవిరెడ్డి పార్వతీ రమేష్‌రెడ్డి, వైస్ సర్పంచ్‌లు గుమ్మా రాజేంద్ర ప్రసాద్, మండల నాయకులు మందా కొండారెడ్డి, అంకయ్య, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కేపీ సోదరుని జన్మదిన వేడుకలు


ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి కేక్ తినిపిస్తున్న షంషేర్, పార్టీ నాయకులు

మార్కాపురం: మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు మాజీ వైస్ ఎంపీపీ కుందురు కృష్ణమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మార్కాపురం పట్టణం, రూరల్, పొదిలి, కొనకనమిట్ల మండలాల్లో పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీర్జా షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, కౌన్సిలర్లు కొత్త కృష్ణ, బుశ్శెట్టి నాగేశ్వరరావు, షెక్షావలి, పార్టీ ఇన్‌చార్జి బూదాల సతీష్, కూరాటి చెన్నకేశవులు, మయూరి ఖాశీం, సుధీర్ తదితరులు పాల్గొన్నారు. పలువురు పేదలకు పట్టణ పోలీసు స్టేషన్ ట్రాఫిక్ విభాగంలో హోంగార్డుగా పనిచేస్తున్న చెన్నుపల్లి కాశయ్య దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు.

వేరుశనగలో ఇనుప ధాతు లోపాన్ని నివారించాలి

బేస్తవారిపేట: వేరుశనగ పంటలో ఇనుపధాతు లోపాన్ని నివారించుకోవాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు డి.బాలాజీనాయక్ అన్నారు. మండలంలోని కోనపల్లెలో వేరుశనగ, వరి, జొన్న, మొక్కజొన్న పంటలను ఆయన బుధవారం పరిశీలించారు. ఇనుపధాతు లోప నివారణకు 5 గ్రాముల ఫెర్రస్ సల్ఫేట్, గ్రాము నిమ్మ ఉప్పు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఏఓ జక్కం మెర్సీ, వ్యవసాయ సాంకేతికాధికారి షేక్ బాషా, వీఏఏలు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని రాచర్ల రోడ్డు సెంటర్‌లో బుధవారం నూతనంగా బీజేపీ కార్యాలయాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.శివారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. పిడతల రమేష్‌రెడ్డి, డాక్టర్ జేవీ నారాయణ, రామాంజనేయులు, కాసులు, మారుతిప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లా వైద్యశాల వద్ద ధర్నా

మార్కాపురం రూరల్: తమకు న్యాయం చేయాలని కోరుతూ పెద్దదోర్నాల మండలం, చిన్నగుడిపాడు గ్రామస్తులు బుధవారం మధ్యాహ్నం జిల్లా వైద్యశాల వద్ద ధర్నా నిర్వహించారు. గుడిపాడుకు చెందిన కాకర్ల భాస్కర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని, సమగ్రంగా విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. కాగా రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ సంఘటనా స్థలానికి చేరుకుని వారితో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు.

కుష్టును తరిమేద్దాం

కురిచేడు: కుష్టువ్యాధిని కూకటి వేళ్లతో పెకలిద్దామని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.ప్రవీణ్ పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమాల్లో భాగంగా జనవరి 12వ తేదీ వరకు జరిగే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వైద్య సిబ్బందిని 43 టీమ్‌లుగా విభజించి రోజూ 5 ఇళ్లను సర్వే చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు డీపీఎంఓ ఎన్వీ సుబ్బారెడ్డి తెలిపారు. మరో వైద్యాధికారి రవితేజ, హెల్త్ సూపర్‌వైజర్ జహీరుద్దీన్ పాల్గొన్నారు.

ఘనంగా కాశినాయన ఆరాధన మహోత్సవం


పూజలు చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో కాశినాయన 28వ ఆరాధన మహోత్సవం భక్తులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి స్త్రీలు తలంటు స్నానాలు చేసి ఆలయంలో గణపతి పూజ, కలశ పూజ, పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శత నామావళి పూజలు చేసి మంగళ హారతులిచ్చారు. భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. దాతల సహకారంతో అన్నదానం చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి ఆరాధన మహోత్సవ కార్యక్రమానికి హాజరై కాశినాయనకు పూజలు చేశారు. పూజారి మణికంఠ శర్మ హారతులిచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు.

శ్రీశైలం బయల్దేరిన శివ భక్తులు

శివ మాల ధరించిన భక్తులు బుధవారం ఇరుముడితో శ్రీశైలం కాలి నడకతో బయల్దేరి వెళ్లారు. స్థానిక ఆనంద ఆశ్రమంలో గురువు ఇరుముడి కట్టారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ హాజరై వారిని ఆశీర్వదించారు. బైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆమె వెంట ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, నూనె వెంకటరెడ్డి, షేక్ గఫార్, బత్తుల వెంకట సుబ్బయ్య, కాలూరి రమణయ్య, గొంగటి పోలిరెడ్డి, ఎగ్గోని కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


శివాలయంలో హారతి అందుకుంటున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ఉత్తర ద్వారంలో ఆది దంపతుల దర్శనం

మార్కాపురం టౌన్: పట్టణంలోని మార్కండేశ్వర స్వామి ఆలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరులు ఉత్తర ద్వారంలో బుధవారం ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ కేశవరావు భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం అర్చకులు ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో అన్నాభిషేకం నిర్వహించారు. స్వామివారికి రుద్రాభిషేకాలు చేశారు.


ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన ఆదిదంపతులు

సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం రూరల్: రాజకీయాలు, కుల, మత, వర్గాలనే భేదం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్నాల పథకాలు అందిస్తున్నామని అదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకత అని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గజ్జలకొండ గ్రామ పంచాయితీ పరిధిలో పిచ్చిగుంట్లపల్లి, నాగిరెడ్డిపల్లిలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గడప గడపకు తిరిగి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు సీఎం వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచ్ మహేశ్వరి ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రజలు చెప్పిన పలు సమస్యలను ఎమ్మెల్యే ఓపికగా విని సంబంధిత శాఖాధికారులతో అక్కడికక్కడే మాట్లాడారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాసరెడ్డి, జమ్మల మూడి రమేష్, కుందురు మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ గాయం నాగేంద్రరెడ్డి, ఎంపీడీఓ తోట చందన, సోషల్ మీడియా కన్వీనర్ కొలగట్ల శివారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పొందుగుల శ్రీనివాస రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సత్యనారాయణ యాదవ్, గ్రామ పార్టీ నాయకులు ఓబుల్‌రెడ్డి, గాలిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, గంగరాజు, అచ్చిరెడ్డి, ఏపీఎం రమేష్, ఏపిఓ జీవరత్నం, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


పిచ్చిగుంట్లపల్లిలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కేపీ, నాయకులు